# క్షమించుట ప్రేమను పురికొల్పును

## Forgiveness Stimulates Love

**పాఠ్యోద్దేశము** : ప్రేమ ఉనికి కనిపించని చోట ప్రేమను ప్రేరేపించుట ఎట్లో చూపించుట.

**లేఖనములు** : లూకా 7:36-50; మత్తయి 18:21-35.

### ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ లూకా 7:41-43

**స్థలము** : గలిలయ పట్టణముల యందు లూకా 7:1,11,37.

**సందర్భము** : సీమోనను పరిసయ్యుడొకడు, యేసును తనతో మరియు తన పరిస య్యుల స్నేహితులందరితో కలిసి విందు భోజనము చేయుటకు ఆహ్వానించెను. ఈ ఉపమానము చెప్పుట కొరకైన సందర్భము ఆ పట్టణమునందున్న ఒక "చెడ్డ స్త్రీ" యేసునొద్దకు వచ్చినప్పుడు సంభ వించెను. అప్పుడు ఆ స్త్రీ తన విశ్వాసమును మరియు యేసుపట్ల తన ప్రేమను మరియు తన గత పాపముల పశ్చాత్తాపమును బహిరంగముగా గొప్ప అనుభూతితో వెల్లడిపరచు స్థితిలో వుండెను. ఇటువంటి విధమైన వ్యక్తిగత భావోద్రేకములు అనేకులను వేధించు నప్పటికిని, యేసు ఆ స్త్రీ పట్ల తన అంగీకారమును చూపుటకు మరియు సీమోనుకు మరియు అతని స్నేహితులకు ఒక పాఠమును బోధించుటకు ఈ అవకాశమును వినియోగించు కొనెను. ఆమె యొక్క పాపములను బహిరంగముగా క్షమించుట ద్వారా స్వనీతి పరులైన ప్రజలు అంగీకరించని రీతిగా ఆ స్త్రీని యేసు అంగీ కరించెను, లూకా 7:37,38.

**సమయము** : యేసు ఇశ్రాయేలు దేశమందంతట ప్రజలందరికి తెలిసిన వ్యక్తిగా మరియు వివాదాస్పదమైన వ్యక్తిగా ఎట్లు అయ్యెనో లూకా తెలియ జేయుచున్నాడు, గనుక యేసు యొక్క గలిలయ పరిచర్య యొక్క తొలిభాగమునందు బహు దినములు గడచిపోయి యుండియుండ వచ్చును. లూకా 7:16,17,29, 30.

**శ్రోతలు** : సీమోను, పరిసయ్యులైన అతని స్నేహితులు మరియు ఆ పట్టణము నుండి వచ్చిన స్త్రీ.

**లక్ష్యము** : ప్రేమకు మరియు క్షమాపణకు మధ్య సంబంధమును యేర్పరచుట.

**యేసు వేసిన బంధము** : ఇది అసలైన ఉపమానము అని పిలువబడు ఉపమానమని దయచేసి గమనింపుము. అసలైన ఉపమానము ఎత్తుకు పై యెత్తులు వేయు కథను కలిగియుండును, ఈ ఉపమానము చాలా చిన్న కథను కలిగియున్నది. ఇతర ఉపమా నములు లేదా ఉదా హరణలు సాధారణముగా రూపక అలంకార ములు, ఉపమాలం కారములు, లేదా, ఉపమాలంకారిక కథలై యుండును. యేసు అసలైన ఉపమానమును ఉపయోగించుట కొరకైన కారణము తన శ్రోతలను ఎత్తుకు పైయెత్తులకు గురి చేయుటచే తన పాఠమును చెప్పుకొను అవకాశమును కలిగించెను. ఆయన ఒక్కసారి శ్రోతలను కథలో బంధించిన తరువాత ప్రస్తుత కథకు సంబంధించిన ప్రశ్న వారిని అడుగును. వారు దానిని గమనించకముందే, యేసు కథలోని సందర్భములో పాఠం అవసరమయిన వ్యక్తే సరైన సమాధానమును ఇచ్చును. కథలో వారే పాత్రదారులని, ఇతర శ్రోతలతో కలసి వారు తరువాత వెంటనే గ్రహిస్తారు. బహిరంగముగా వారు తమ్మును తాము ఖండించుకొనిరి. ఇది న్యాయబద్ధమైన ఎత్తుగడగా అనిపించక పోవచ్చును, కాని మన పాఠ్యభాగమునందలి పరిస్థితులలో జరిగినట్లుగా యేసు తన సలహాను ఉపయోగించు కొనునట్లు చేయును. ఆయన తన శిష్యులకు "పాములవలె వివేకులును, పావురమువలె నిష్కపటులునై యుండుడి" అని చెప్పెను, (మత్తయి 10:16).

ఇట్టి పరిస్థితిలో సీమోను యేసును భోజనమునకు ఆహ్వానించెను. అయితే, అతిథులకు ఆతిథ్యమిచ్చు వ్యక్తి సర్వసాధారణముగా చేయు మర్యాదలు అతడు ఆయనకు అందించలేదు. సీమోను, యేసు పాదములు కడుగుకొనుటకు నీటిని అందించలేదు, ముద్దు పెట్టుకోలేదు మరియు తన కేశముల కొరకు నూనె నియ్యలేదు. పరిసయ్యులు యేసును ఒక అబద్ధ ప్రవక్తగా ఋజువు చేయనుద్దేశించిరి, ఆయన వచ్చుటకు ముందు ఒక నిర్ణయమును వారు తీసికొని యుండి యుండవచ్చును. యేసుతో వారు ఆటలాడుకొన జూచుచున్నారని ఆయన గ్రహించెను మరియు ఆయన సిద్ధమే కాని అది తక్కువచేయు చర్యకాదు. వారికి తెలియని లేదా తెలసికోవాలని అనుకొనని వారు కలిగియున్న సమస్యలకు జవాబులను మరియు పరిష్కారములను తెలసికొనునట్లు వారికి సహాయము చేయుటకు ఆయన అక్కడ యుండెను. అందుచేత పరిసయ్యులు ఆ స్త్రీ వున్న సందర్భము నుండి అబద్ధపు ఋజువుతో తమ్మును తాము సమర్థించుకొన జూచుచుండగా యేసు తనఉపమానమును చెప్పెను.

ఈ ఉపమానమునందలి కథయందు ముఖ్యమైన మూడు విషయములు వున్నవి. దేవుడు అప్పిచ్చు వానికి మరియు ఋణములు క్షమించువానికి గురుతుగా నుండెను. "చెడ్డ స్త్రీ" ఒక ఋణస్థురాలు మరియు సీమోను మరొక ఋణస్థుడుగా నుండును. ఎవ్వరు యేసు చెప్ప

విషయమును గ్రహించకుండా వుండరు, అయితే ఆ విషయమును సీమోనుతో చెప్పించవలెనని యుండెను, అందుచేత ఆయన బంధించు ప్రశ్నను అతనిని అడిగెను, "వీరిలో ఎవడు అతని ఎక్కువగాప్రేమించును?" సీమోను అయిష్టముగానే సరియైన సమాధానము చెప్పెను. భోజనమును గూర్చిన అతని దొంగ ఆహ్వానము బట్టబయలాయెను మరియు అదే సమయములో ఆయన దేవుని రాజ్యము యొక్క నియమమును తెలియజేయుట ప్రారంభించెను. క్షమించుట ప్రేమను పురికొల్పును మరియు మనము దానికి రెట్టింపు జేయుటను జతచేయగలము - ఎంత యెక్కువగా క్షమిస్తే అంత యెక్కువగా ప్రేమించగలము.

యేసు సీమోను యొద్దనుండి తిరిగి, "హెచ్చవేయు సూత్రమును"అన్వయించెను. "నీ పాపములు క్షమించబడినవి" మరియు "నీ విశ్వాసము నిన్ను రక్షించెను సమాధానముగల దానవై వెళ్లుమని చెప్పెను" (లూకా 7:48,50) అట్లు యేసు చెప్పినప్పుడు ఆయనను ఆ స్త్రీ మరింత యెక్కువగా ప్రేమించు హేతువును యేసు కలుగజేసెను. యేసు ఆ స్త్రీని బంధించలేదని దయచేసి గమనింపుము మరియు పాఠ్యాంశము నందలి ఇంకొక ఉపమానము యొక్క మన చారిత్రక విశ్లేషణ నుండి మనము అర్థము చేసుకొనునట్లుగా, దొంగతనముగా ఆయన యొద్దకు వచ్చిన వారినందరిని మాత్రమే యేసు బంధించెను.

## ఉపమానము చదువుటకొరకైన చారిత్రక విశ్లేషణ

మత్తయి 18:23-35

**స్థలము** : కపెర్నహూము, మత్తయి 17:24.

**సందర్భము** : యేసు సంఘమును గూర్చి ప్రవచనరీతిగా బోధించుచుండెను మరియు అది ఎట్లు సహవాసమునకు సంబంధించి తన పరిశుద్ధతను కొనసాగించెనో మరియు ఒక సభ్యునికి వ్యతిరేకముగా పాపము చేసిన సభ్యులు ఎట్లు సహవాసమును కొనసాగించగలమో యేసు బోధించుచుండెను. ప్రేమించుట మరియు క్షమించుటయను సూత్రము ఉపయోగించబడెను (మత్తయి 18:15-20). క్షమించుట మరియు ప్రేమించుట అను చక్రమును గూర్చి యేసు చెప్పుచున్న దానిని పేతురు అర్థము చేసుకొనెను, యేడుమార్లు క్షమించునట్లు ఆ చక్రములో తిరిగితే ఉదారముగా సరిపోదని తెలిసినప్పుడు అతడు ఆశ్చర్యచకితుడాయెను. అతని ప్రశ్న ఈ ఉపమానమును వెల్లడి చేసెను.

**కాలము** : మత్తయి ఈలాగు చెప్పెను, "యేసు ఈ మాటలు చెప్పి చాలించిన తరువాత గలిలయ నుండి యోర్దాను అద్దరినున్న యూదయ ప్రాంతములకు వచ్చెను" (మత్తయి 19:1). యేసు పరిచర్య యొక్క చివరి సంవత్సరమునందు ఈ ఉపమానమును బోధించెనని స్పష్ట మగుచున్నది.

**శ్రోతలు** : యేసు యొక్క శిష్యులు, ప్రత్యేకించి పండ్రెండుమంది, మత్తయి 18:1, పేతురు అక్కడయుండెను (మత్తయి 18:21).

**ఉద్దేశము** : ప్రేమించుట మరియు క్షమించుట అను నియమము కాలపరిమితి లేని చక్రము అని స్థిరపరచడము. కృప అవసరత యున్నంత కాలము అది ఆగిపోదు- అప్పుడు దయ అవసరమగును. సంఘము నందు కుటుంబ సహవాసమును కొనసాగించుట లక్ష్యమైయున్నది. నా యెడల ఒకరు తప్పుచేసినప్పుడు, నేను క్షమించుదును, ఎందు చేతననగా నేను నా సహోదరుని ప్రేమించుచున్నాను. నేను తప్పు చేసినట్లయితే, అది యేమైయున్నదనగా, నేను తిరిగి చెల్లించ లేనప్పుడు నేను క్షమాపణను వేడుకొందును మరియు సంఘము నందలి నా సహోదరులు నన్ను క్షమింతురు.

**యేసు వేసిన బంధము** : ఈ సందర్భములో యేసువేసిన బంధము తీర్పు దినము నందు వచ్చును. ఈ ఉపమానమునందు యేసుచే పేర్కొన్న నియమములకు నేను కట్టుబడక పోయినట్లయితే, ఆ బంధము నిత్యముండు బంధమగును.

## ఉపోద్ఘాతము

*వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి.* కొలొస్స 3:14.

*ప్రేమ పొరుగువానికి కీడుచేయదు గనుక ప్రేమ కలిగియుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే.* రోమా 13:10.

*కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును, వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే.* 1 కొరింథి.13:13.

పైన పేర్కొన్న లేఖనముల యందలి ప్రేమ అనుపదము అగాపె (agape) అను గ్రీకుపదము నుండి అనువధించబడెను. ఇది శక్తివంతమైన మానవ శీలము. ఆ ప్రేమ సిలువమీద తన్నుతాను మరణించునట్లు యేసు చేసుకొనినప్పుడు ఆయన వెల్లడిచేసిన ప్రేమయై యున్నది. లెక్క అప్పగించవలసిన ప్రజలందరు భక్తిహీనులైన పాపులైయున్నారు మరియు దేవునికి విరోధులైయున్నారు, యేసును సిలువ వేసిన వారితో పాలిభాగస్తులు. అయితే యేసు వారి కొరకు మరియు మన కొరకు మరణించి నట్లు బలమైన శీలమును మరియు ఇష్టమును కలిగియుండెను (రోమా 5:6-10). దేవుడు ప్రేమయై యున్నాడని సిలువ లోకమునకు వెల్లడిచేసెను (1 యోహాను 4:16).

దైవప్రేమ (అగాపె, agape) యొక్క ఒక లక్షణము యేమైయున్నదనగా, అది ప్రతిఫలమును ఆశించదు. దైవప్రేమను స్వీకరించు వ్యక్తులు పొందు ప్రతిఫలమునకు సంబంధించి "మోమాటములేదు." ఈ ప్రేమ ఒక వ్యక్తి యొక్క అంతరంగ లక్షణమై యున్నది. "ప్రజలు నాకు యేమి చేయుదురు లేదా నాకు వ్యతిరేకముగా ఏమి చేయుదురో నాకు సంబంధములేదు, కాని నేను ఎట్లు ప్రతిస్పందించుచున్నానో అది నాకు ఎక్కువగా సంబంధించినది" అను గొప్ప సూత్రమును అది పూర్తిగా వివరించును. నా పరిస్థితులకు సంబంధించిన బాధ్యతలతో నేను జీవించవలెను. ఇట్టి విధమైన ప్రేమ వెల్లడి అయినతోడనే, నా శత్రువు నుండి "దూరముగా వెళ్ళి పోవుట" నా ఆత్మకు ఆశీర్వాద కరమైయున్నది. క్రైస్తవులు ఇటువంటి స్థాయిగలశక్తిని కలిగి యుండుటకు ముందు, "పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము" అను యేసు యొక్క జీవనియమము నందు విశ్వాసము వృద్ధిచేసుకొనవలసిన అవసరత యున్నది. (అపొ. కార్య. 20:35).

దేవుని కృపను ప్రక్కనబెట్టిన, మానవాళి ప్రేమయొక్క శక్తి శత్రువులను కాక స్నేహితులను ప్రేమించును. "నీవు నన్ను ప్రేమిస్తే, నేను నిన్ను ప్రేమిస్తాను." నాకు ప్రతిఫలము కావలెను. ఇది సహోదర ప్రేమ (philadelphia, 2 పేతురు 1:7) అని పిలువబడును. ఇప్పుడు మనము పునరుత్థానుడైన క్రీస్తునకు మరియు పేతురునకు మధ్య జరిగిన సంభాషణను విందము. యోహాను 21:15-17 చదువుము. ఇది తిబెరయ సముద్రతీరము నందు ఉదయకాలపు అల్పాహారముగా చేపలను తినుచుండు సమయమునందు సంభవించెను. "పేతురు నీవు నన్ను ప్రేమించు చున్నావా (agape)" అని యేసు అడిగెను. "నేను నిన్ను ప్రేమించుచున్నాను(phileo)" అని పేతురు ప్రత్యుత్తరమిచ్చెను. ఈ సంభాషణ రెండుసార్లు పునరావృతమయ్యెను కాని యేసు తన ప్రశ్నను మూడవసారి పునరావృతము చేసినప్పుడు సహోదరప్రేమకు సంబంధించిన పదమును (phileo) ఉపయోగించెను మరియు పేతురు ప్రేమకు సంబంధించి ఎప్పుడూ ఉపయోగించు పదము(phileo) తోనే ప్రత్యుత్తరమిచ్చెను. ఫలితముగా, పేతురు ప్రేమకు సంబంధించిన శక్తిగల పదమునకు కట్టుబడి యుండ లేదు. మన తెలుగు పదమయిన ప్రేమ ఈ రెండు గ్రీకు పదములలో ఒకదానినుండి అనువధింపబడెను. అయితే, వాటి యొక్క అర్థము మరియు అన్వయింపు ప్రపంచమునకు వేరైయున్నవి. వాస్తవానికి, దైవప్రేమ (agape) ప్రపంచమునకు "న్యాయ సమ్మతమైనది"గా నుండదు. ఎవరు భూమిపై అతని లేదా ఆమె యొక్క శత్రువులను ప్రేమించుటను గూర్చి ఆలోచింతురు?

మానవుల ప్రవర్తనచే లోక సంస్కృతియందు సర్వసాధారణముగా వెల్లడి పరచబడి యున్న ప్రేమ స్వార్థపూరితమైన ప్రేమయైయున్నది. ప్రేమించువ్యక్తి తనను "ఆశతో ఎదురుచూచుచుండిన ప్రతిఫలము" రాకపోవుట చూచినప్పుడు, అటువంటి ప్రేమ అతి శీఘ్రముగా ద్వేషించుటకు మరలును. ఈ ప్రేమ (phileo) యొక్క సహజలక్షణము ఇదైయున్నది. అది ప్రతిఫలమును కోరును. దైవస్థాయి గల ప్రేమ ప్రపంచమునకు అత్యావశ్యకమైయున్నది. అది తీర్చబడని అనేక సమస్యలను పరిష్కరించును, అది లేకపోతే అనేక సమస్యలు పరిష్కరించబడవు. అనేక దేశములు శాంతి చర్చలలోతమ తలుపులను శాశ్వతముగా మూసివేసుకొనియున్నవి, ఎందుచేతననగా అవి ప్రేమ (agape)ను వెల్లడిపరచ నుద్దేశించవలెనని భావించుటలేదు. ఒక అంగీకారమునకురాని వ్యక్తుల మధ్య శాంతికి ఎదుటివ్యక్తి అదే విధమైన ప్రేమను చూపకపోయినప్పటికిఒక వ్యక్తి ప్రేమను చూపవలసిన అవసరతయున్నది. అపొస్తలుడైన పౌలు ఈ విషయమును గలతీయులకు చెప్పునప్పుడు వివరించుచున్నాడు, "నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవవేదన కలుగుచున్నది" (గలతీ 4:19).

## పాఠము

దేవుని గూర్చిన సత్యము అనేక తరముల నుండి పూర్తిగా త్రొక్కివేయబడెనని మనము ఒకసారి అనుకొందము. అది యేమిటనగా, దేవుని యొక్క ప్రభావము మరియు దైవప్రేమ (agape) మరియు సహోదరప్రేమ (phileo) ప్రపంచ సమాజ ముల నుండి పూర్తిగా మరుగైపోయెను. అట్లు సంభవించుట సాధ్యమే. రోమా 1:18-32 మరియు ఎఫెసీ. 4:17-19 చూడుము. దేవుని యొక్క ఉనికి లేకపోతే చివరకు సహోదర ప్రేమ (phileo) కూడా "సున్నా స్థానము"నకు దిగజారిపోవుట సాధ్యపడును. జ్ఞాపకముంచుకొనుము, అనుకూలమైన ప్రతిస్పందన రాకపోతే మానవాళి యొక్క నాణ్యమైన ప్రేమ (phileo) ప్రవహించలేదు. ఇటువంటి పరిస్థితే జలప్రళయ సమయము నందు నోవహు మరియు తన కుటుంబము నందు తప్ప మిగతా ప్రపంచము నందు నెలకొనియున్నది. (ఆది. 6:5).

లోకమునందున్న ప్రజలు తమ్ముని మొదటి ప్రేమిస్తేనే తప్ప, ప్రేమించని స్థితికి వచ్చిరని అనుకొనిన; అది యేమైయున్నదనగా, యే ఒక్కరిలోను మొదటిగా ప్రేమించు లక్షణమునుగల ప్రేమ లేకపోవుటైయున్నది. మనము ఖచ్చితముగా అనిశ్చితిని కలిగియున్నాము. ఇటువంటి పరిస్థితిలో భూమిపై నుండి సమస్త ప్రేమ తీసివేయబడుతుంది. ఇటువంటి పరిస్థితి నేడు మనకు లేదు, ఎందుచేతననగా ఇక్కడ దేవునిరాజ్యము వున్నది. అయినప్పటికీ, ఒక స్థాయి వరకు, కొన్ని దేశములలో ప్రేమలేని స్థితి నెలకొనియుండి వుండవచ్చును. అన్ని దేశములలో అనేకమంది వ్యక్తులకు ప్రేమ లేని స్థితి సంభవించెనని మనము ఖచ్చితముగా చెప్పగలము. క్రొత్తగా జన్మించిన శిశువుల విషయమై మనము ప్రభువునకు కృతజ్ఞులమైయున్నాము, ఎందుచేతననగా ప్రేమ మరియు ద్వేషము రెండునూ ఒకడు నేర్చుకొను భావోద్రేకములైయ్యున్నవి.

ఒక అతిప్రాముఖ్యమైన సంగతిని తెలియజేయు టకు "ఒక దానిని ఊహించి పరిశీలించుటను" మనము కొనసాగించుదము. మనము ఆలోచించు ప్రశ్న యేమిటనగా, ఇటువంటి పరిస్థితులలో మానవులు ఎట్లు ప్రేమించునట్లు పురికొల్ప బడుదురు? పెద్దవారు, పై పరిస్థితియందు, ప్రేమను కలుగజేసు కోలేరు. తమకుగల యేకైక నిరీక్షణ తమ పిల్లల ద్వారా కలిగియున్నారు. నేడు కొన్ని రంగములలో, పిల్లలు యేకైక ప్రకాశించు స్థానములుగా అగుపడుచున్నారు; అయితే, మరింత ప్రకాశ వంతమైన స్థానము వేరొకటి కలదు. దేవుడు మరియు పరలోక సంబంధ మైన శక్తులు ఇదివరకు ప్రేమ కలుగనిచోట ప్రేమ ప్రవాహమును ప్రేరేపించు శక్తి కలగియున్నారు.

మన పాఠ్యాంశము నందలి రెండు ఉపమానములు ఎక్కడైతే ప్రేమ లేదో అక్కడ దేవుడు ఎట్లు ప్రేమను పురికొల్పగల శక్తిగలిగియున్నాడో చూపించును. లూకా సువార్త 7వ అధ్యాయమునందలి ఉపమానము నందు, పరలోక సంబంధమైన శక్తులు విశ్వాసముగల మరియు మారుమనస్సు నొందిన వ్యక్తిని ప్రేమించునట్లు ఎట్లు పురి కొల్పునో చూపించెను. ఈ ఉపమానమునందు "ప్రేమించు" (will love) అను పదమునకు వాడబడిన గ్రీకు పదము "అగాపసె" (agapasei).

> *అందుకు యేసు - సీమోను, నీతో ఒకమాట చెప్పవలెనని యున్నానని అతనితో అనగా అతడు - బోధకుడా, చెప్పుమనెను. అప్పుడు యేసు - అప్పు ఇచ్చు ఒకనికి ఇద్దరు ఋణస్థులుండిరి. వారిలో ఒకడు ఐదువందల దేనారములు, మరియొకడు ఏబది దేనారములును అచ్చియుండిరి. ఆ అప్పు తీర్చుటకు వారియొద్ద ఏమియు లేకపోయెను గనుక అతడు వారిద్దరిని క్షమించెను. కాబట్టి వీరిలో ఎవడు అతని ఎక్కువగా ప్రేమించునో చెప్పుమని అడిగెను.* లూకా 7:40-42.

"అతడెవనిని ఎక్కువ క్షమించునో వాడే అని నాకు తోచుచున్నది" అని చెప్పినప్పుడు సీమోను సరియైన సమాధానమును చెప్పెను. ఆ స్త్రీ యేసునందు విశ్వాస ముంచెను గనుక యేసును ప్రేమించెను. ఆయన ఆమె పాపములను క్షమించెను, అనగా దాని అర్థము వారు సమాధానమును కలిగియున్నారు. మన సహచరునితో లేదా మన దేవునితో గల సంబంధమునందు సమాధానమును కలిగి వుండుట అనగా మరిన్ని మంచి కార్యములకు ద్వారము తెరచియున్నదని దానియొక్క అర్థమైయున్నది. అయితే, మొదటిగా శాంతి నెలకొల్పబడవలసియున్నది. నేను నీ యొక్క అపరాధ ములను క్షమించనుద్దేశించక పోయినట్లయితే, అర్థవంతమైన దీర్ఘకాలిక జీవిత నిబంధనను చేసుకొనుట కొరకు కావలసినంత నాణ్యమైన సమాధానమును (శాంతిని) మనము కలిగియుండలేదు. దేవుడు విశ్వాసులైన క్రైస్తవులు తెలియకచేసిన పాపములను మరియు బలహీన వ్యక్తిత్వమును విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధపై ఆధారపడి నిరంతరము క్షమించుచునే యున్నాడు. అందుచేత క్రైస్తవులు దేవునితో సమాధానమును కలిగియున్నారు మరియు ఆయన మహిమ యందు భాగమును కలిగియుందుమను నిరీక్షణను కలిగియున్నారు (రోమా 4:25 5:1,2). దేవునితో మనము సమాధానము కలిగియున్నాము గనుక, మనము "భయము తోను, వణుకుతోను మన సొంత రక్షణను కొనసాగించగలుగుచున్నాము" ఫిలిప్పీ.2:12; రోమా 5:3-5 చూడుము.

"ఎవనికి కొంచెముగా క్షమించబడునో, వాడు కొంచెముగా ప్రేమించును" అని యేసు చెప్పినప్పుడు ఆయన జీవ నియమమును పేర్కొనెను. లేదా ఈలాగు చెప్పవచ్చును "క్రైస్తవులు ఎక్కువగా ప్రేమించవలెను, ఎందుచేతననగా మనము మన పాపములను బట్టి క్షమించబడితిమి మరియు ఇప్పటికిని క్షమించ బడుచునే యున్నాము." శక్తిగల దైవప్రేమ (agape) క్షమించుటకు అవసరమైయున్నది. అప్పుడు క్షమాపణ ప్రేమను పురికొల్పును. మానవుడు, దేవుని సహాయము లేకుండ, ఈ చక్రమును (cycle) మొదలుపెట్టగల నాణ్యమైన ప్రేమను కలిగియుండ లేడు. దేవత్వము ఎల్లప్పుడు క్రైస్తవులుగా నుండుటకు ఆశపడు ఒక వ్యక్తిలో ప్రేమను ప్రేరేపించు శక్తిని కలిగి యుండెను. దేవుడు ఎల్లప్పుడు మారుమనస్సు నొందు విశ్వాసులను క్షమించుటకు సిద్ధముగానున్నాడు. (1 తిమోతి 2:3,4).

ఒంటరిగా మానవాళి ప్రేమించు శక్తిని లేదా కనీసము విశ్వాసమును కలిగి యుండలేదు. విశ్వాసమును కలిగించుటకు సువార్త దేవుని యొక్క శక్తియైయున్నది (రోమా 1:16,17, 10:17; హెబ్రీ 4:2). ప్రజలు "విశ్వాసమును కలిగించిన ఈ సువార్త"చే క్రియలు చేయుటకు కదలినప్పుడు, దేవుడు మన పాపముల నుండి మనలను క్షమించును (అపొ. కార్య. 3:19). ఇది ఒక క్రైస్తవునిలో ప్రేమను పురికొల్పును (1 యోహాను 4:7-12). సమస్త అధికారము ఎట్లు దేవునితో వున్నదో మనము చూడ గలము (1 యోహాను 4:16-21).

సీమోను ఆ స్త్రీ ఎంతగానయితే యేసును ప్రేమించెనో అంతగా ప్రేమించవలసి యుండెనని గమనించవలయును. అతడు యేవిధముగాను తక్కువ పాపి అని అర్థము కాదు. సమస్యయేమిటనగా, అతడు తన పాపమును ఒప్పుకొనుటకు అయిష్టపడు చుండెను. మనము ఉద్దేశపూర్వకముగా చేసిన పాపములను మనము ఒప్పుకొనకుండా మరియు మారుమనస్సు నొందకుండా వుంటిమి గనుక క్షమించబడము. ఒకవ్యక్తి ఎక్కువ ప్రేమను పురికొల్పజేసుకొనుట కొరకు, ఆమె లేదా అతని జీవితములో క్షమించబడవలసినంత పాపములను కనుగొనగలడు. అప్పుడు ఆ స్త్రీలాగుననే,మనము మరింత ఎక్కువగా ప్రేమించగలము. లూకా సువార్తనందలి ఉపమానము ఎట్లు ప్రేమ ఒక క్రైస్తవుని హృదయములో ప్రవహింపచేయబడునో మనకు చూపించుచున్నది. ఊహించుచున్న "సున్నా స్థాయిప్రేమ" గల పరిస్థితి కంటే ఇది ఉన్నతమైన

విలువగల ప్రేమను ప్రపంచమునందు తీసుకొని వచ్చును. మనము, మొదట దేవుని నుండి మానవునకు, తరువాత మానవుని నుండి దేవునికి మరియు చివరగా మానవుని నుండి మానవునికి ప్రవహించు ప్రేమను కలిగి యున్నాము. దేవుని పక్షమునుండి క్షమాపణ యేమైయున్నదనగా, ప్రేమ మచ్చుక లేనిచోట ప్రేమను ప్రేరేపించుటకు అది అవసరమాయెను.

ఇప్పుడు మనము మానవుని నుండి మానవునికి ఎట్లు ప్రేమను ప్రవహించునట్లు చేయ గలమో అర్థము చేసుకొందుము. ఈ పాఠము మత్తయి 18:21-35 నందలి ఇద్దరు ఋణస్థుల ఉపమానమునందు బోధించబడెను. ఈ ఉపమానమునందు చాలా ఎక్కువ ఋణము అచ్చియున్న దాసుని కలిగియున్న ఒక రాజును మనము కనుగొందుము. అతడు తన యజమానుని ముంగిట సాష్టాంగపడెను మరియు అతని యొక్క సమస్త ఋణము క్షమించబడెను. ఈ అంశము విషయము వరకు చూచి నట్లయితే, ఈ ఉపమానము యేసు యొక్క పాదములను తన కన్నీటితో కడిగిన స్త్రీ మరియు యేసు యొక్క జీవిత వృత్తాంతమును సమరూపముగా చేయును. ఇది ప్రేమ ఎట్లు దేవుని నుండి మానవునకు మరియు మానవుని నుండి దేవునికి ప్రవహించునో తెలియజేయును. అయితే ఇప్పుడు మనము ఈ మన పాఠముతో ఒక అడుగు ముందుకు వేయుదుము. అత్యధికమైన ఋణము క్షమించబడిన ఆ దాసుడు తనకు తక్కువ ఋణము అచ్చియున్న తోటి దాసునితో కనిపించును. తక్కువ ఋణగ్రస్థుడైన వ్యక్తి చెల్లించలేకపోయినప్పుడు, అతడు అతనిని క్షమించలేదు. అంతే కాకుండ, అతడు అతనిని చెరసాలలో వేయించెను. ఇక్కడ గమనించదగు విషయ మేమిటనగా, ఆ రాజు తన దాసుడు క్షమించునని ఆశించెను. అయితే క్షమించబడ్డ దాసుడు అతనిని క్షమించలేదు, కాని అతడు అట్లు చేయగల శక్తిని మరియు వైఖరిని కలిగియున్నాడు.

దేవుని ప్రేమను స్వీకరించు క్రైస్తవులు ఇతరులను ప్రేమించు మరియు క్షమించు శక్తిని కలిగియున్నారు. కొందరు అట్లు చెయ్యరు, అయితే ఇప్పుడు మనము క్షమించ బడితిమి గనుక దేవుడు మనము అట్లు చేయుదుమని ఆశించుచున్నాడు. మనము చేయగల శక్తిలేని దానిని మనము చేయుదుమని దేవుడు ఆశించుటలేదు. అందుచేత, ప్రతిఫలముతో సంబంధము లేకుండ, క్రైస్తవులు ప్రేమించ శక్తిగలవారై యున్నారని మనము తీర్మానించుకొందము (1 పేతురు 3:14-18). మనము ప్రేమించునట్లు మరియు ఇతరుల తప్పులను మనము క్షమించుటచే వారు ఇతరులను ప్రేమించు నట్లు మనము ప్రజలను ప్రేరేపించునట్లు ఆశించబడితిమి. ఇట్లు చేయుటకు సహోదర ప్రేమ (Phileo) కంటే యెక్కువైన ప్రేమ (agape) అవసరమై యున్నది. యేసు మన పాపములకు క్షమాపణ నిచ్చుటకు కలిగియున్న శక్తిగల ప్రేమ అట్లు చేయుటకు అవసరమైయున్నది. ప్రజలను క్షమించు స్థాయిగల జీవితమునకు మనము చేరు కొనినప్పుడు "తదుపరి స్థాయికి చేరునట్లు" మనము కృషిచేయుచున్నామని మనము అర్థము చేసుకొందుము. ఇది ప్రేమ (phileo) కు వేరైన ప్రపంచమైయున్నది. యేసు క్రైస్తవుల కొరకు ఉన్నత స్థాయిని ఏర్పాటు చేశారు.

మన పాపములను క్షమించుట ద్వారా విశ్వాసముగల వారందరిలో దేవుడు ఎట్లు ప్రేమను పురికొల్పగలడో మనము చూడగలము. క్రైస్తవులు, దేవుడు తమను ప్రేమించిన దానికి ప్రతిగా, దేవునిని ప్రేమింతురు, కాని మనము ఇతరులను ప్రేమించుటకు మరియు క్షమించుటకు కూడా శక్తి గలవారమైయున్నాము. ఇది ఈ లోకములో క్రైస్తవులనుండి ఈ లోకము నందలి ప్రజలకు ప్రేమ ప్రవహించునట్లు చేయును. క్షమాపణ ప్రేమను ప్రేరేపించునట్లు చేయును, అయితే ప్రేమకు కావలసి నది క్షమాపణ. మానవులు ఈ చక్రమును మొదలు పెట్టలేరు అయితే విశ్వాసము మారుమనస్సును ప్రేరేపించుచోట దేవుడు ఈ చక్రమును మొదలు పెట్టగలడు మరియు మొదలుపెట్టును. ఇది ఈ లోకమునందు దేవుని యొక్క నాణ్యమైన ప్రేమను సజీవముగా నుండునట్లు చేయును.

ఈ పాఠమునందు పేర్కొన్న విధముగా ప్రేమ చక్రమును మరొక్కసారి సమీక్షించుదము. దేవుని యొక్క నాణ్యమైన ప్రేమ (agape)ను బట్టి, ఆయన ఈ ప్రపంచమునందు ప్రేమ చక్రమును కలుగజేయ శక్తిమంతుడైయున్నాడు. దీనిని ఆయన విశ్వసించి మారుమనస్సు నొందిన వ్యక్తిని క్షమించుటచే చేయును. ఇది దేవునికి మరియు ఆ వ్యక్తికి మధ్య సమాధానమును కలుగజేయును. ఈ వ్యక్తి ఇప్పుడు దేవునిని ప్రేమించును. అతడు లేదా ఆమె దేవునితో సమాధానమును మరియు తన అంతరంగములలో సమాధానమును కలిగియున్నాడు గనుక ఈ లోకమునందు క్రైస్తవుల యొక్క హృదయమునందు ఎంతో ఎక్కువైన ప్రేమను కలిగియున్నారు. ఈ క్రైస్తవులు తమ ఋణస్తులను క్షమించు శక్తిని కలిగి యున్నారు. క్షమించబడిన ఋణస్థుడు ఇప్పుడు సమాధానమును కలిగియున్నాడు. దేవుని యొక్క క్షమాపణను వెదకినట్లయితే ఆ వ్యక్తి కూడా ప్రేమించుటకు మరియు క్షమించుటకు కూడా శక్తిమంతుడై యున్నాడు. ఇట్లు ఇది కొనసాగుచూవుండును. ఇది అంతయు ప్రేమయైయున్న దేవునితో ప్రారంభమగును. ఫలితముగా ప్రేమఉనికిలేని చోట ప్రేమ మరియు సమాధానము ఉనికిలోనికి వచ్చును.

*మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయఃశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను ఇందులో ప్రేమయున్నది. ప్రియులారా, దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మనము యొకనినొకడు ప్రేమింపబద్ధులమైయున్నాము. 1 యోహాను 4:10,11*

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రజలలో మనము సర్వసాధారణముగా చూచు ప్రేమకంటే దేవుని ప్రేమ ఉన్నత మైన నాణ్యతగల ప్రేమయైయున్నదని అది ఎట్లు తనకుతాను బుజువుపరచు కొనును?
2. ఎందుకు ప్రపంచమునకు శక్తిగల ప్రేమ అవసరమైయున్నది?
3. దేవుని ప్రేమ లేకుండ మనకు కావలసిన నాణ్యమైన ప్రేమను ఎందుకు ప్రజలు పురికొల్పలేని శక్తిహీనులై యున్నారు?
4. ఈ ప్రపంచము ప్రేమ విషయములో "సున్నాస్థానము"నకు ఎట్లు వచ్చెను?
5. ఎందుకు నేడు ఈ ప్రపంచము నందు "సున్నాస్థానము" కంటే పై స్థానమున ప్రేమవున్నది?
6. ప్రేమ సున్నా స్థానమునందు వున్నప్పుడు ఈ ప్రపంచమునందు అది ఎట్లు పురికొల్ప బడును?
7. ఒకడు క్షమించుటకు ఎటువంటి లక్షణమును కలిగియుండవలెను?
8. ఎందుకు సీమోను ఎక్కువగా ప్రేమించలేకపోయెను?
9. మానవులలో ప్రేమను మరియు విశ్వాసమును కలిగించగలుగు శక్తియంతయు, దేవునికి ఎట్లు చెందునో చూపుము?
10. మత్తయి సువార్త నుండి తీసుకొనిన మన పాఠ్యభాగము లూకా సువార్త యందు వున్న దానికంటే ఎక్కువగా ప్రేమను కలిగించుట యొక్క మన పాఠముతో మరింత ముందుకు పోవునట్లు ఎట్లు మనలను చేయుచున్నది?